వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 14 ఫిబ్రవరి 2023

ట్రిపుల్ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

వేంపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో అఖిల(22) అనే విద్యార్థిని సోమవారం ఆత్మ హత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు అన్నమయ్య జిల్లాలోని రాయచోటి మండలం శిబ్యాల పరిధిలోని భోగంపల్లె గ్రామానికి చెందిన యోగాంజనేయులు, విజయల కుమార్తె అఖిల ఇడుపులపాయ ట్రిపుల్ఐటీలో ఈ4 చదువుతోంది. ఇక్కడి చిత్రావతి వసతి గృహంలో ఉన్న అఖిల ఉదయం తన తల్లి విజయతో ఫోన్లో మాట్లాడి కొన్ని గంటల్లోనే తోటి విద్యార్థులు తరగతులకు వెళ్లిన తరువాత గదిలో ఎవరూ లేని సమయంలో కిటికీకి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గది వద్దకు వచ్చిన తోటి విద్యార్థినులు తలుపు కొట్టగా తలుపు తీయక పోవడంతో సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో తలుపులు పగలగొట్టి చూడగా అప్పటికే ఆమె మృతి చెందింది. విషయం తెలుసుకున్న డైరెక్టరు సంధ్యారాణి సంఘటనా స్థలం వద్దకు వెళ్లి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థినికి చెందిన సెల్ఫోన్, ల్యాప్టాప్ స్వాధీనం చేసుకున్నారు. అఖిల తండ్రి బతుకుదెరువు కోసం కువైట్కు వెళ్లారు. కుటుంబ సమస్యలతోనే అఖిల మృతిచెందినట్లు డైరెక్టరు సంధ్యా రాణి చెప్పగా అలాంటివి ఏమీ లేదని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేంపల్లె ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగారావు తెలిపారు.

రైతుబజార్లో కూరగాయలను కొనండి....రైతన్నను ఆదరించండి.....

రాయచోటి టౌన్.ఫిబ్రవరి13 ప్రభాతవార్త

రైతుబజార్లో కూరగాయలను కొని రైతన్నలను ఆద రించండని రాయచోటి మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి ఆశయం నెరవేరిందని కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రారంభించిన రాయచోటి వై ఎస్సార్ రైతు బజార్ ప్రజలతో కళకళలాడుతోందని, రైతు బజార్ ను ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే రాయ చోటి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల మండలాల వారు కూడా రైతు బజార్కు వచ్చిరైతులు పండించిన పంటలను తక్కువ ధలకు రైతులతో పాటు చిన్న చిన్న వ్యాపారస్తులు నాణ్యమైన తాజా కూరగాయలను అమ్ముతున్నారని, నాణ్యమైన తాజా కూరగాయలు తక్కువ ధరలకే రావడంతో అధికారులు, ఉద్యోగస్తులు, కూలీలు ప్రజలు సంచుల నిండా తీసుకెళ్తున్నారని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతు బజార్లో తాజా ఆకు కూరలు కూరగాయలను కొని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చి రైతన్నలను ఆదరించాలని జిల్లా వ్యవసాయ శాఖ సలహామండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజు ప్రజలను కోరారు.

కాసులిస్తేనే మున్సిపాలిటీలో ఇంటి పన్ను..!

ప్రజలను దోచుకుంటున్న మున్సిపాలిటీలోని ఓ అధికారి
రూ.20 వేల నుండి రూ.40 వేలు వసూళ్లు
ఆ అధికారిపై మండి పడుతున్న ప్రజలు
ఆర్డీవో ఆదేశాలు బేఖాతరు
పట్టించుకోని మున్సిపల్ అధికారులు

బద్వేలు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీలో ఇల్లు నిర్మించుకొని ఇంటి పన్ను కావాలని ఎవరినైనా అడిగితే మాత్రం మున్సిపాలిటీలో ఒకే ఒక్క అధికారి పేరు చెబుతారు. అతనైతే ఆదేశాలన్నీ బేఖాతరు చేసి కాసు లిస్తే ఇంటి పన్ను సెకన్లో పుట్టిస్తారని చెబుతారు. ఆర్డీవో వచ్చాక డికేటీలో నిర్మాణాలు చేపట్టకూడదని, ఒకవేళ నిర్మాణం చేపట్టాలంటే వాటికి సంబంధించిన పత్రాలు ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ మధ్య కాలంలో బద్వేలులో ఇష్టానుసారంగా నిర్మాణాలు వేగంగా చేపడుతున్నారు. నిర్మాణం చేపట్టిన వెంటనే వాటికి ఖచ్చితంగా ఇం టి పన్ను, కరెంటు మీటరు తప్పనిసరి. అవి ఉంటే ఒకవేళ ప్రభుత్వ స్థలాలు గానీ, నకిలీ స్థలాలలో గానీ నిర్మించుకుంటే ఈ రెండూ ఉన్నపుడు అధికారులు కూడా ఏమీ చేసే పరిస్థితి ఉండదు. ఎందు కంటే ఎన్నో రోజుల నుండి నేను నివాసం ఉన్నానని చెబుతూ నిద ర్శనంగా ఇంటి పన్ను, కరెంటు పన్ను చూపించి, అవసరమైతే కోర్టు కు వెళుతారు. ఇది పక్కా ప్రణాళిక ప్రకారం చేస్తుంటారు. ఇల్లు నిర్మించాక ప్రధానమైనది ఇంటి పన్ను. ఇది తప్పనిసరి కావడం వల్ల మున్సిపాలిటీలోని ఓ అధికారి ద్వారా ఇంటి పన్ను తెచ్చుకుంటారు. ఇంటి పన్ను తెచుకోవడానికి రూ.20 వేల నుండి రూ.40 వేలు ఇస్తేనే ఇంటి పన్ను పుడుతుంది. అది కూడా డిమాండ్ చేస్తూ తీసు కుంటారనే ప్రచారం ముమ్మరంగా ఉంది. ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఉన్నతాధికారులు ఒప్పుకోరని, మీకు ఇవ్వాలంటే ఖర్చు అవుతుందని చెప్పి ఇంటి పన్ను ఇస్తారు. ఈ మధ్య కాలంలో ప్రజల నుండి ఆ అధికారి నిలువు దోపిడీ చేసినట్లు వార్తలు విన్పిస్తున్నాయి. అంతే కాకుండా మున్సిపాలిటీలో ఆ అధికారి పేరు మారుమోగిందని, కాసులిస్తేనే ఇంటి పన్ను ఇస్తారనే ప్రచారం అంతా, ఇంతా కాదు. ఇంత జరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారి తీరు మారుతుందని ఎదురు చూశారో? లేక వారికి వాటాలు ఇస్తున్నారని మౌనంగా ఉన్నారో? తెలియదు కానీ ఇష్టానుసారంగా ఇంటి పన్నులకు కాసులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మధ్య కాలంలో అతని పనితీరు పై కూడా కొంత మంది మండి పడినట్లు తెలుస్తుంది. గతంలో ఇంటి పన్ను కావాలన్నా కూడా వేలల్లో వసూలు చేసేవారు. చలానా రూపంలో 2 వేల రూపాయలు లోపల చెల్లించే పరిస్థితి ఉన్నప్పటికీ మిగిలిందంతా కాజేస్తున్నారు. అటు మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టడమే గాక, ఇటు ప్రజల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. ఆర్డీవో ఆదేశాలను కూడా బేఖాతరు చేసి డబ్బులిస్తేనే ఇంటి పన్ను ఇస్తామన్నట్లుగా తయారైంది వ్యవస్థ. కొంత మంది చెప్పుకోలేక వారికి అవసరం తప్పనిసరి కావడంతో అప్పులు చేసైనా డబ్బులు ఇచ్చి ఇంటి పన్ను తెచ్చుకుంటున్నారు. లేకపోతే డికేటిలో నిర్మాణాలు చేపట్టిన ఫలితం లేకుండా పోతుందని వాటికి సంబంధించిన ఒక్క ఆధారం కూడా లేకపోతే నిజమైన లబ్ధిదారునికి అన్యాయం జరగడమే గాక వాటిలో నకిలీ పట్టాలు తెచ్చి తమవి అంటారనే ఉద్దేశ్యంతోనే ముందు జాగ్రత్తగా కొంత మంది ఇంటి పన్ను తెచ్చుకుంటుంటే, మరి కొంత మంది మాత్రం నకిలీ పట్టాలలో వేగంగా ఇల్లు నిర్మించి అసలైన లబ్ధిదారులు రాక ముందే ఇంటి పన్ను తెచ్చుకొని పంచాయతీలకు ఎగబడుతున్నారు. ఇలా ఇంటి పన్ను అవసరం ఎంత ప్రధానమైనదో తెలుసుకొని ఆ అధికారి కాసులకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఇలాంటి అధికారులపై మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుంటారో? లేక మద్దతు తెలుపుతారో చూడాలి.

15న సిఎం వై.ఎస్.జగన్ జిల్లాకు రాక

స్టీల్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించనున్న సిఎం
పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు

కడప, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

ఫిబ్రవరి 15వ తేదీన సిఎం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన చేయనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులకు ఇప్పటికే టూర్ ప్రోగ్రాం షెడ్యూలు జారీ అ యింది. 15వ తేది ఉదయం 9.00 గంటలకు ముఖ్యమం త్రి ఇంటి వద్ద బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేరు కుంటారు. 10.15 గంటలకు కడప విమానాశ్రయం చేరుకొనిఇ అక్కడి నుంచి హెలికాప్టర్లో 10.30 గంటలకు జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. 11.10 గంటలకు స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించనున్నారు. అనం తరం స్టీల్ ప్లాంట్ సందర్శించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. అనంతరం సున్నపురాళ్ళ గ్రామం నుంచి 1.20 గంటలకు పులివెందులలోని ఎస్సిఎస్ఆర్ ఫక్షన్ హాల్లో జరిగే వివాహ రిసెప్షన్కు హాజరై అనంతరం పులివెందుల నుండి హెలికాప్టర్లో కడప విమానశ్రయం చేరుకుంటారు. 3.20 గంటలకు కడప విమానాశ్రయం నుంచి గన్నవరం బయలుదేరుతాడు.

సికింద్రాబాద్ - తిరుపతి వందేభారత్ రైలు గోయిందా!!

బిబి నగర్ - నడికుడి మార్గంలో వందేభారత్ రైలు
త్వరలోనే రైల్వే అధికారుల అధికారిక ప్రకటన
వందేభారత్ రైలు పోయిందని గుంతకల్ డివిజన్ అధికారులకు పక్కా సమాచారం
లోక్సభలో వైకాపాపక్ష నేతగా 'మిథున్' ఉన్నా సున్నా - అవినాష్రెడ్డి సంగతి సరే సరి...

ఉన్న రైళ్లు మాయమవుతున్నాయి. ఆగాల్సిన స్టేషన్లలో నిలపకుండా పరుగులు తీస్తున్నాయి. నందలూరు రైల్వే కేంద్రానికి దిక్కులేకుండా పోయింది. రైల్వేక్రూ సెంటర్ను ఎత్తివేసేందుకు ఇప్పటికే అధికారికంగా నిర్ణయం జరిగిపోయింది. బ్రిటిష్ హయాం నుంచి రాజంపేట, నందలూరు, ఓబులవారిపల్లెలో నిలిచే రైళ్లు కరోనా కారణంగా స్టాపింగ్ నిలిపివేసిన తర్వాత పునరుద్ధరణ కోసం నందలూరులో ఆందోళన ఒకవైపు జరుగుతుంటే మరోవైపు నందలూరు, ఓబులవారిపల్లెల్లోనే 3 రైళ్ల స్టాపింగ్ కూడా ఎత్తివేసినా దిక్కు లేదు. తాజాగా దేశంలోనే ప్రస్తుతం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రధాన మోడి డ్రీమ్ రైలు వందేభారత్ సూపర్ ఫాస్ట్ కూడా మనకు దక్కకుండా పోయినట్లు సమాచారం.

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవలే సికింద్రాబాద్ - వైజాగ్ మధ్య ప్రధాని మోడి ప్రారంభించిన వందేభారత్ రైలు తర్వాత కేంద్ర రైల్వేబోర్డు సికింద్రాబాద్ - తిరుపతి మధ్య మరొక రైలు నడిపేందుకు విధాన ప్రకటన చేసింది. దీంతో కడప, తిరుపతి, కర్నూలు జిల్లాల ప్రజలు ప్రస్తుతం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ నడుస్తున్న మార్గంలోనే వెళుతుందని భావించారు. ఒకదశలో కడప మీదుగా వెళుతుందని రైల్వే అధికారులకు సంకేతాలు అందాయి. ఆ తర్వాత ఏమి జరిగిందో తెలియదు కాని వందేభారత్ రైలు మాత్రం ఈ మార్గంలో రావడం లేదని, గుంతకల్ డివిజన్ రైల్వే అధికారులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. అసలు రైల్వేబోర్డు సికింద్రాబాద్ - తిరుపతి మధ్య వందేభారత్ రైలు నడుపుతామని ప్రకటన చేసిన వెంటనే కడప, రాజంపేట, తిరుపతి ఎంపిలు స్పందించి చొరవ చూపినట్లయితే ఈ మార్గంలోనే రైలు నడిపేవారని ప్రజలు వాపోతున్నారు. రాజంపేట ఎంపి పివి మిథున్రెడ్డి లోక్సభలో వైఎస్ఆర్సిపి ఫ్లోలీడర్గా ఉన్నా కనీసం స్పందించినా పాపాన పోలేదు. ఇక కడప ఎంపి వైఎస్ అవినాష్రెడ్డి పరిస్థితి సరే సరి. సిబిఐ కేసుతో ఊపిరి ఆడక అగచాట్లు పడుతున్న అవినాష్రెడ్డి వందేభారత్ రైలు మనమార్గంలో నడిచేలా ప్రయత్నం చేస్తారనుకొంటే పొరపాటే. ఇక తిరుపతి ఎంపికి ఏ మార్గంలో వందేభారత్ రైలు వచ్చేది తిరుపతికే అనుకొన్నారేమో తెలియడంలేదు. ఇక రైల్వేవర్గాల నుంచి తెలిసిన సమాచారం మేరకు వందేభారత్ రైలు బిబినగర్ - నడికుడి మార్గంలో నడుస్తుందని తెలుస్తోంది. ఈ మేరకు నిర్ణయం కూడా జరిగినట్లు తెలుస్తోంది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో వెళ్లే ఈ రైలు సికింద్రాబాద్ - తిరుపతి మధ్య నడిచే విషయంలో రైల్వే అధికారులు సర్వే నిర్వహించారు. తిరుపతికి వచ్చేందుకు 4 మార్గాలు ఉండగా కొత్త రైలుమార్గం కావడం, బ్రిడ్జిలు నూతనంగా నిర్మించి ఉండడం తదితర విషయాలను పరిగణలోకి తీసుకొని బిబినగర్ - నడికుడి మార్గంలో మిర్యాలగూడ మీదుగా వందేభారత్ రైలు నడిచేందుకు త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వందేభారత్ రైలు పిడుగురాళ్ల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూపిడుగురాళ్ల జంక్షన్ నుంచి రైలును డైవర్ట్ చేయాలని అధికారులు నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. దీనివల్ల శ్యావల్యాపురం మీదుగా ఒంగోలు వరకు నడుపుతారు. అక్కడి నుంచి సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంటమీదుగా తిరుపతికి రైళ్లు నడిపేలా రూట్ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ మార్గంలో రైలు గమ్యం చేరాలంటే కనీసం 12 గంటల సమయం పడుతుంది. కానీ వందేభారత్ రైలు అయితే 7 నుంచి 8 గంటల్లో గమ్యం చేరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఏది ఏమైనా ఎంపిల ఉదాసీనత కారణంగా దేశంలోనే ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఓ రైలు మనమార్గం గుండా కాకుండా మరో మార్గంలో తరలిపోతుండడం విచారకరం.

క్రిష్ణమ్మ చెరువులో భారీగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు

సబ్కలెక్టర్కు ఫిర్యాదుతో రెవెన్యూ అధికారుల దాడులు
8 ట్రాక్టర్లు సీజ్

రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొన్న గ్రావెల్ ట్రాక్టర్లు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాజంపేట మండలంలో మ ట్టి మాఫియా దందా విచ్చలవి డిగా సాగుతోంది. కిందిస్థాయిలో కొందరు అధికారులకు మామూళ్లు ముట్టజెబుతూ తమ పలుకుబడిని అవసరమైనప్పుడు ఉపయోగించుకొంటూ ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాలను నిర్వహి స్తున్నారు. గత కొన్ని నెలలుగా ఊటుకూరు ప్రాంతంలోను, క్రిష్ణమ్మచెరువులోను, రాజంపేట పట్టణంలోని హిందు, క్రిస్టియన్ సామాజిక వర్గాలకు కేటాయించిన స్మశాన స్థలాల్లో భారీఎత్తున గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయి. ఊటుకూరులో గుట్టుచప్పుడు కాకుండా స్థానికంగా ఉంటున్న ఓ వైకాపా నేత బంధువు గ్రావెల్ మాఫియాలో చక్రం తిప్పుతున్నాడు. క్రిష్ణమ్మ చెరువు తదితర ప్రాంతాల్లో గుండా లపల్లెకు చెందిన జెసిబి యజమాని గ్రావెల్ను ఇష్టారాజ్యంగా తరలిస్తున్నాడు. స్థానికంగా ఓ రెవెన్యూ అధికారికి ముడుపులు కూడా క్రమం తప్పకుండా ముట్ట జెబుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గ్రామంలో గ్రామం మీదుగా గ్రావెల్ తరలిపోతుండడంతో గ్రామస్థులు పాత్రికేయులకు కూడ సమాచారం అం దించారు. కొందరు రెవెన్యూ అధికారులు పటి ంచుకోకపోవడంతో ఎమ్మెల్యే, జడ్ పి ఛైర్మన్కు కూడ ఒకదశలో ఫిర్యాదులు చేశారు. ఎవరూ స్పందించకపోవడంతో సబ్కలెక్టర్కు పక్కా సమాచారంతో ఫిర్యాదు చేయడంతో గత రాత్రి సీరియస్గా పరిగణించారు. సబ్కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ఖాన్ ఆదేశాలతో రాత్రి చీకటిపడిన తర్వాత ఆర్ఐ రాజేష్, సిబ్బందితో వెళ్లి గ్రావెల్ ట్రాక్టర్ల కోసం మాటు వేశారు. వెంట పోలీసులు కూడ వెళ్లినట్లు సమాచారం. వచ్చిన ట్రాక్టర్ను వచ్చినట్లు పట్టుకొని తాళాలు తీసుకొని, మొబైల్ఫోన్లు, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. 8 ట్రాక్టర్లను సీజ్చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. అయితే జెసిబి మాత్రం క్రిష్ణమ్మ చెరువులోని ఓ భారీ గుంతలో పెట్టినట్లు సమాచారం. ట్రాక్టర్ లను పట్టుకొన్న అధికారులు జెసిబిని కూడ పట్టుకొని సీజ్ చేసి ఉంటే మరోసారి గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరపకుండా భయపడేవారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు విచారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మాదక ద్రవ్యాలను నిషేదించాలి

కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

జిల్లాలో మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాను సమూలంగా నిషేధించి.. జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాలో మత్తు మందుల నివారణ, అక్రమ రవాణా నిరోధం పైన జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జాయింట్ యాక్షన్ ప్లాన్ పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ సి.ఎం. సాయికాంత్ వర్మ, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి.. జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు క్రింది సూచనలు చేశారు.నియోజక వారిగా స్వచ్ఛంద సంస్థలను గుర్తించి వారి ద్వారా మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి స్కూల్స్, కాలేజ్ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. జిల్లాలో ఉన్న ప్రతి మెడికల్ షాప్ నందు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిషేధిత మందుల అమ్మకాలను అరికట్టడంతో పాటు.. 18 సం లోపు బాలలకు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు ఇవ్వబడవు ! అన్న సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలి. గ్రామ స్థాయిలో ఆశ వర్కర్, మహిళా పోలీస్, %ఔవీ%, అంగన్వాడీ వర్కర్స్ లలో కమిటీ లు ఏర్పాటు చేసి.. మత్తు పదార్థాల వినియోగం మీద పర్యవేక్షణ చేయాలి. వన్ స్టాప్ సెంటర్ ద్వారా.. బాల్య వివాహాలను అరికట్టే చర్యలను తీసుకోవడంతో పాటు.. ఎక్కడైనా బాలల అపహరణ జరిగితే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి. బాల్య వివాహాలు చేసేవారిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయించాలి. స్కూల్స్ మరియు కాలేజ్ ల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు అమ్మకుండా చూసుకోవాలి. రిమ్స్ ప్రాంగణంలోని సఖీ సెంటర్ లో డి.అడ్డిక్షన్ సెంటర్ ను ఎల్లవేళలా అందుబాటులో ఉంచడంతో పాటు... అక్కడకి వచ్చే బాలల విషయంలో జాగ్రత్తలు వహించాలి. హై స్కూల్స్ నందు బాలల కమిటీ లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టళ్లనందు ప్రత్యేక పర్యవేక్షణ పట్టాలి. స్కూల్స్, కాలేజ్ మరియు డాబాలలో, ఇంజనీరింగ్ కాలేజ్ లలో బోర్డ్ లు మత్తు పదార్థాల నివారించే చర్యలపై.. పోస్టర్లను ఏర్పాటు చేయాలి. ఎన్సిసి ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి..జిల్లాలోని దత్తత తీసుకొన్న పిల్లల క్షేమసమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి ఆనంద్ నాయక్, ఐపిడిఎస్ పిడి ఎం ఎన్ రాణి, మెప్మా పీడీ రామ్మోహన్ రెడ్డి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కే నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయ ప్రకాష్, సిపిఓ వెంకట్రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్, పోలీస్ అధికారులు, సఖి సెంటర్ అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

క్వారీ పేరుతో దందా షురూ...

చెయ్యేరు నదిలో క్వారీ ఒకచోట... ఇసుక ఎత్తేది ఒకచోట
అధికారపార్టీ కనుసైగల్లో అక్రమ ఇసుక రవాణా
అడ్డగించేందుకు వచ్చిన గ్రామస్థులపై బెదిరింపులు



చెయ్యేరులో ఇసుకను జెసిబిలతో నింపుతున్న దృశ్యం

నందలూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నందలూరు - రాజంపేట మార్గమధ్యంలోని చెయ్యేరు నది ఇసుక లేక ఇన్నిరోజులు ఇంకిపోయింది. గత యేడాది వచ్చిన వర్షాలకు భారీగా ఇసుక వచ్చి చేరడంతో ప్రభుత్వ నిబంధనలతో అధికారపార్టీ నాయకులు క్వారీ అనుమతులు తీసుకురావడం జరిగింది. రాజంపేట మండలం మందరం గ్రామానికి చెందిన ఏటిగట్టున ఈ ఇసుక క్వారీకి అనుమ తులు ఇవ్వగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా ఇసుకను జిల్లాలోని నలుమూలల మండలాలకు యధేచ్ఛగా ఇసుక రవాణా చేస్తుండడం గమనార్హం. గతంలో రాష్ట్రమంతా ఒక్కడే కాం ట్రాక్టర్ ఉండగా ప్రస్తుతం ఉమ్మడిజిల్లాలో ఇసుక క్వారీలను జిల్లాలోని ఒక ముఖ్యనేతకు ఈ క్వారీని అధికారపార్టీ నేతలు కట్టబెట్టారు. పెట్టుబడి అధికంగా ఉండడంతో అధిక ఆదా యం కోసం క్వారీ దక్కించుకున్న నేత అడ్డదారుల్లో ఇసుకను రవాణా చేస్తుండడం గమనార్హం. నందలూరు మండలంలో ఆడపూరు, టంగుటూరు క్వారీలు ప్రస్తుతం మూతపడ్డాయి. దీంతో మందరం క్వారీని దక్కించుకున్న ఓ నేత నిబంధనల ను ఉల్లంఘిస్తూ చెయ్యేరు నదిని గుళ్ల చేస్తున్నారు. దీనిపై ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడం చూస్తుంటే భారీ మొత్తంలో అధికారులకు మూటలు అందాయని ప్రజలు గుస గుసలాడుతున్నారు. రాజంపేట మండల పరిధిలోని మం దరం నందు క్వారీకి అనుమతి ఇచ్చినప్పటికి అక్కడి నుండి ఇసుకను తరలించాల్సిందిపోయి నందలూరు మండలంలోని మర్రిపల్లె నుండి ఇసుకను తరలిస్తుండడం గమనించిన స్థాని క ప్రజలు అక్కడికి వెళ్లి అడ్డుకొనగా వారిని అక్కడ పనిచే స్తున్నటువంటి కొంతమంది వ్యక్తులు ఇష్టానుసారం మాట్లాడి తరిమివేయడం జరిగిందన్నారు. ఈ క్వారీ అధికారపార్టీ ముఖ్యనేత అనుచరుడని అతన్ని ఎదిరిస్తే పోలీసు కేసులు పెడతామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అక్కడి వాపోతున్నారు. క్వారీ పొందిన మందరం నుండి రాజంపేట మీదుగా తమ వ్యాపార కార్యకలాపాలు చేసుకో కుండా నందలూరు మండలం ఆడపూరు గ్రామ పంచాయతి పరిధిలోని మర్రిపల్లె దారిగుండా రహదారి తయారు చేసు కొని భారీ వాహనాలను ఈ రహదారిలో తరలిస్తుండడం ఎం తవరకు సమంజసమని, వారికి ఇచ్చిన హద్దుల్లో వ్యాపారం చేసుకోకుండా చెయ్యేరు మొత్తం మాదే అన్నట్లుగా ఇష్టానుసా రంగా భారీ వాహనాలతో జెసిబిలు పెట్టి 24 గంటలు ఇసుక ను తరలిస్తుండడం, ఆ వాహనాలు ఈ రోడ్లపై తిరగడం, ప్రజలు ఇళ్లల్లోని బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. దీనిపై మండల పత్రికా విలేకరులు క్వారీ యజమానికి వద్దకు వెళ్లి వివరణ కోరగా మేము చేసేది ఇంతే మీకు ఎవరికి చెప్పుకొంటారో చెప్పుకోండి, మీ తాటాకు చెప్పుళ్లకు భయపడేవారు లేరని రాజంపేట శాసనసభ్యులు మాకు నచ్చినదారిలో ఇసుకను రవాణా చేసుకొనేందుకు అనుమతి ఇచ్చారని, మీరు చెప్పే విషయాలకు భయపడే అవసరం మాకు లేదని, మీరు రాసే వార్తలకు ఇక్కడ ఎవరు పలికేవారు లేరని పత్రికా విలేకరులపై విరుచుకుపడ్డారు. దీంతో ఈవిషయమై నందలూరు మండల తహశీల్దారు ఉదయ్శంకర్రాజును వివరణ కోరగా మందరంలో వారు అనుమతులు పొందిన ప్రదేశంలోనే ఇసుకను తీస్తున్నారని, వాహనాల రవాణా అనేది నందలూరు మండలంలో నుంచి తీసుకెళ్లేందుకు అనుమతులేమి తీసుకోలేదని, దానిపై స్థాని కుల నుండి ఏవైనా అభ్యంతరాలు వస్తే ఆ వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

జోరుగా చౌక బియ్యం అక్రమ రవాణా

ఖాజీపేట టూ మైదుకూరు వయా కృష్ణపట్నం

చౌకబియ్యంతో ఖాజీపేటలో పట్టుబడిన లారీ

ఖాజీపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రవేశపెట్టిన ప్రభుత్వ చౌక దుకాణాలు ఇప్పుడు మిల్లర్లకు వరంగా మారాయి. గత ప్రభుత్వాలు నిరుపేద లను దృష్టిలో పెట్టుకుని ఐదు రూపాయలు ఉ న్న రేషన్ బియ్యాన్ని ఒక రూపాయికి ఇచ్చి పే దలు ఆకలి తీర్చాలని ఉద్దేశం తో ప్రవేశపెట్టిన ఈ పథకం పక్కదారిపట్టి, మిల్లర్లకు వరంగా మారడంతోపాటు విదేశాలకు రవాణా జరుగు తుంది. ఈ రవాణా ఖాజీపేట మైదుకూరు ప్రాంతల నుండే ఎక్కువ రవాణా జరు గుతుంది అంటే అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఖాజీపేట, మైదుకూరు నుంచి ప్రతి రోజు కృష్ణపట్నం ఓడరేవుకు రవాణా జరిగి అక్కడ నుంచి విదేశాలకు ఈ బియ్యం సరఫరా అవుతున్నాయి గతంలో జోరుగా సాగిన ఈ వ్యవహారం గత రెండు నెల లుగా స్తబత్తగా ఉండడం మళ్ళీ ఇప్పుడు మొదలు పెట్టడంతో ప్రతిరోజు రవాణా జరుగుతున్నాయి ముఖ్యంగా మైదుకూరు నియోజకవర్గం లో నలుగురు మిల్లర్లు ఈ వ్యవహారం జోరుగా కొనసాగిస్తుండగా ఇతర మండలాలు నుంచి వివిధ పద్ధ తుల్లో రవాణా చేసి మిల్లర్ల ఆ బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు ఇది ఒక ఎత్తు అయితే ఆ మిల్లర్లు చౌక బియ్యాన్ని రూపురేఖలు మార్చి రాష్ట్రాలు దాటి స్తున్నాయంటే మన నిఘా వ్యవస్థ ఎలా

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా అడుగులు

కమలాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని నీతి ఆయోగ్ పరి శీలకుడు వెంకటేష్ అన్నారు. ప్రతి అంగన్‌వాడీ పరిధిలో నమోదైన గర్భిణులు, బాలింతలలో రక్తహీనత కలిగి ఉన్న వారి పై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఆయన అన్నారు. సోమవారం పరమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కమలాపురం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలనకు విచ్చేశారు. ఇందు లో భాగంగా కమలాపురం సెక్టార్‌లోని 14వ వార్డు 4వ అంగన్ వాడీ కేంద్రం, 3వ అంగన్ వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలోని సంబంధిత రికార్డులను, పిల్లల హాజరు పట్టికను, గర్భవతులు, బాలింతల వివరాలను క్షుణ్ణం గా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి ఉందా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటల పాటలతో విద్యా బోధన చేయాలన్నారు. పిల్లల అభి వృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు మూల స్తంభాలన్నారు. ప్రతి సెక్టార్‌లోని అంగన్ వాడీ కేంద్రాలను పరిశీలించి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మేరీ జయ కుమారి, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, సురేఖ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి నిత్యపూజకోనలో భారీ బందోబస్తు

– కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి

సిద్దవటం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లంకమల అభయారణ్యంలో వెల సిన శ్రీనిత్యపూజ స్వామి కోన ఆలయంలో స్వామి దర్శనా నికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. సిద్దవటం పోలీసు స్టేషన్ లో సోమవారం ఆయన మాట్లాడుతూ ఇద్దరు డీఎస్పీలు, 7 మంది సీఐలు, 20 మంది ఎస్సైలు 200 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిత్యపూజ స్వామి కోనకు వాహనా లలో వెళ్లే వారు కేటాయించిన ప్రదేశాలల్లో మాత్రమే వాహనా లను నిలుపుదల చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఐ పురుషోత్తం రాజు, ఎస్సై తులసీ నాగప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ 26 పథకాలను పునరుద్ధరించాలి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ఎస్సీ కార్పొరేషన్ సం బంధించిన 26 పథకాల నిధు లను వైకాపా ప్రభుత్వం నిలుపు దల చేయడం అన్యాయమని బీజేపీ నాయకులు అన్నారు. తక్షణమే ఆ పథకాల ను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం డీఆం ఓకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కిషాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు మాదినేని రామసుబ్బయ్య, సీనియర్ పార్టీ నాయకులు శ్రీధర్, బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ లక్ష్మినారాయణరెడ్డి, లక్ష్మణ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బీజేపీ నాయకులు భరత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్యాణ్, వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి నాగరాజు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీ నవీన్, జిల్లా కార్యదర్శి కేశవ, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు నల్లయ్య, అట్లూరు మండలం అధ్యక్షులు అట్లూరు వేణు, చిన్నపరెడ్డి, అక్కాయపల్లె మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

12 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

సిద్దవటం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని మహబూబ్‌నగర్‌లో సోమవారం 12 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ సిబ్బందికి అందిన సమాచారం మేరకు హుటాహుటిన వెళ్లి 12 మంది పేకాట రాయుళ్లపై దాడి చేసి వారి వద్ద నుంచి రూ.1,12,630 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

వైసీపీ నాయకుల భూ కబ్జాలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

కడప నగరం చుట్టు పక్కల పరిసరాలలో ప్రజల ఆస్తులు, ముస్లిం మైనార్టీ లకు చెందిన మసీదు స్థలాలు, స్మశాన వాటికలు వైసీపీ ప్రభుత్వం కబ్జాలు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీయిజం చలాయిస్తున్నారని తెదేపా ఇన్‌ఛార్జి అమీర్‌బాబు అన్నా రు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను అడ్డుకున్నందుకు అక్రమంగా అరెస్టు అయిన సెల్ లాక్కొని జిల్లా వ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్‌లలో తిప్పుతూ భయ బ్రాంతు లకు గురి చేయడం దుర్మార్గచర్య అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకుడిని తక్షణం విడుదల చేయాలన్నారు. తక్షణం విడుదల చేయకపోతే ఆయనకు ఏమాత్రం హాని తలపెట్టినా వైసీపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు విమర్శించారు.

భూ కబ్జాలను అడ్డుకుంటే అరెస్టులా

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

కడప నగరం నడిబొడ్డున ఉన్న రామకృష్ణ స్కూల్ వెనక వైపున ఉన్న రఖీబ్‌షావల్లీ దర్గా స్థలం ఆక్రమణకు అడ్డుకున్న అఖిలపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని తక్షణం వారిని విడుదల చేయాలని అఖిలపక్షం నాయకులు సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు రూ.200 కోట్లు విలు వ చేసే 2 ఎకరాల స్థలాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి బామ్మర్ది సుబ్రమణ్యం ఆక్ర మణ చేసి కాంపౌండ్ నిర్మిస్తుంటే అఖిలపక్ష నాయ కులు అడ్డుకుంటే అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. కోర్టు నిర్ణయం వచ్చేంత వరకు దర్గా స్థలాన్ని కాపాడాలన్నారు. అరెస్టు చేసిన నాయకులు వెంకట శివ, అమీర్‌బాబు, బాయ్, సలావుద్దీన్, బాదుల్లా, రెహమాన్, ఇమ్రాన్, జాకీర్, మైను ద్దీన్‌ను భేషరతుగా విడుదల చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడ తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఆంజనేయులు, సుబ్రమణ్యం, తెదేపా నాయకులు వికాస్ హరి, జిలానీ, అమీర్, శివ, కాంగ్రెస్ నాయకులు సత్తార్, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్య క్షులు దస్తగిరి, సీపీఐ నగర సహాయ కార్యదర్శి మద్దిలేటి, నగర నాయకులు మల్లికార్జున, నారాయణ, సుబ్బరాయుడు, నాగరాజు, మునెయ్య పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల రెన్యువల్ పొడిగించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ప్రైవేటు పాఠశాలల రెన్యువల్ గడువు ప్రస్తుతమున్న మూడేళ్లను పదేళ్లకు పొడిగించాలని ఒంటేరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం దువ్వూరులోని ఓ పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల రెన్యువల్ గతంలో 10 సంవత్సరాలుండేదని అయితే ఇటీవల ఆ గడువును 3 సంవత్స రాలకు చేయడంతో ప్రైవేటు విద్యా సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని అందు వల్ల 10 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు విద్యాసేవ పరిధిలోకి వస్తాయని అందువల్ల టారిఫ్‌ను సేవా కేటగిరికి తీసుకొచ్చి ఏడవ టారిఫ్‌లోకి మార్చాలన్నారు. బడ్జెట్ పాఠశాలలకు అగ్నిమాపక శాఖ ఇచ్చే ఎన్‌ఓసీ సర్టిఫికెట్ లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మినహాయించాలన్నారు. ఈ కార్య క్రమంలో ప్రైవేటు విద్యా సంస్థల కరస్పాండెట్లు నరసింహులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు శివకుమార్, వహాబ్, పుల్లారెడ్డి, లింగమూర్తి, షేక్షావలీ పాల్గొన్నారు.

స్టేట్ టాపర్ బిట్టి ఆదిని అభినందించిన పుత్తా

కమలాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని పార్టీ కోసం, పుత్తా నరసింహారెడ్డి గెలుపు కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు నాయకులకు తగిన గుర్తింపును ఖచ్చితంగా ఇస్తామని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర సింహారెడ్డి, యువ నాయకులు పుత్తా చైతన్యరెడ్డి, యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డిలు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి కిశోర్‌రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణంపై సమీక్ష

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జగనన్న కాలనీ ల్లో జరుగుతున్న పక్కా గృహాల నిర్మాణం పై సోమవారం మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన జగనన్న కాలనీల్లో జరుగుతున్న నిర్మాణాలు వేగ వంతం చేయాలన్నారు. వ్యక్తిగతంగా పక్కా గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధి దారుల ఇళ్లను కూడా పూర్తి చేయాలన్నారు. వారానికి ఒక సారి సమీక్ష సమా వేశం జరుగుతుందని అందువలన ప్రతి వారానికి పురోగతి కనిపించాలన్నారు. సమీక్షలో తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఆయిల్ బాల్స్

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్థానిక నాగేంద్ర నగర్‌లోని ప్రధాన మురికి కాలువలో దోమలను నివారించ డానికి 30వ వార్డు కౌన్సిలర్ మీగడ దీప్తి భర్త వైసిపి నాయకుడు మీగడ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం మున్సిపల్ సిబ్బంది చేత ఆయిల్ బాల్స్ వేయించారు. వార్డులో ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించ టమే తన తక్షణ ధ్యేయమని, అందుకు తాను ముందుంటానని ప్రజలకు భరోసానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ద్వార్శల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయండి

పెద్దతిప్ప సముద్రం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

హౌసింగ్ అర్హులైన పేదలకు ఇల్లును నిర్మానించుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న గృహ కల్పన పథకం ద్వారా పేదలకు ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం రోజున పిటిఎం మండలంలోని బూర్లపల్లి. నవాబు కోట సచివా లయల గ్రామల పరిధిలో జగనన్న కాలనీ లేవుడ్లను ఎంపీపీ జి. మొహమ్మద్. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు. వెలుగు ఏపీఎం సాంబశివ జరుగుతున్న ఇండ్ల నిర్మా ణ పనుల నాణ్యతను పరిశీలిం చారు. అనంతరం ఎంపీపీ మహమ్మద్ మాట్లా డుతూ జగనన్న కాలనీ లేవుడ్లో ఇండ్లు అర్హులైన లబ్ధి దారులు పనులను వేగవం తం చేయాలని జగనన్న ఇండ్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి పునాది నుండి మోల్డింగ్ ఫినిషింగ్ చేసిన పనులకు సంబంధించి సకాలంలో బిల్లులు లబ్దిదారు లకు చెల్లిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం అర్హులైన పేద ప్రజలకు జగనన్న లేఔట్ లో ఇండ్ల నిర్మాణానికి సంబం ధించి అన్ని రకాల సదుపాయాలను సమకూర్చడం జరుగుతుందని ఇక్కడ జగనన్న లేవుట్ కాలనీల్లో గృహ నిర్మాణా ల్లో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూస్తామని అన్నారు. పేదల ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధా న్యత ఇస్తోందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

రెడ్డి సంక్షేమ సంఘం కలికిరి వారి ఆధ్వర యలో యోగివేమన జయంతి సందర్భంగా 17వ తేదీ శుక్రవారం 1 ను ంచి 5 తరగతి వరకు , 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వేమన కంఠస్థ పద్యపోటీలు రెండు (ప్రైమరీ, సెకండరీ) విభాగాలలో నిర్వహించాలని నిర్ణయించాము, శుక్రవారం ఉదయం 10గంట లకు కలికిరి (తెలుగు) మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు నిర్వహిస్తాము, గెలు పొందిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహు మతి రూ.3వేలు, తతీయ బహుమతి రూ.2వేలు తో పాటు మెడల్, సర్టిఫికేట్లు అందజేయబడును,బహుమతి ప్రధానం వేమన జయంతి సందర్భంగా 19వ తేదీ ఉదయం 10గంటలకు ధరణిహోటల్ సమీంలోని ఎన్ఎస్ కళ్యాణమండపం నందు జరుగును. విద్యార్తులు పద్యాలతో పాటు బావం కూడా వివరించాల్సి ఉం టుంది. పాల్గొన్న విద్యార్తులందరికి సర్టిఫికేట్లు

అంబులెన్సు, లారీ ఢీ

పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

స్థానిక వెంకటాద్రి ఇళ్ల సమీపంలో ఉన్న శ్రీవెంకటేశ్వరసా స్వామి ఆలయం వద్ద అంబులెన్సు లారీ ఢీకొన్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. రాయచోటి నుంచి తిరుపతికి హార్టు పేషెంటును తరలిస్తున్న తరుణంలో ముందు వెలు తున్న లారీని అధికమించేందుకు అంబులెన్సును కుడివైపు తిప్పారు,అప్పటికే కుడి వైపున మరో వాహనం రావడంతో మళ్లీ అంబులెన్సు ఎడమవైపు వచ్చే ప్రయత్నంలో లారీని వెనుకవైపు ఢీకింది. ఈప్రమాదంలో డ్రైవరుతో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. క్షతగాత్రులకు పీలేరు ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిం చారు.ఎస్సై సుబ్బరాయుడు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 103 కేసులు పరిష్కారం

కలకడ,ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

స్థానిక పోలీసు స్టేషన్ నందు ఎస్సై తిప్పేస్వామి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ వాల్మీకిపురం జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి రామకష్ణ ఆధ్వర్యంలో 11వ తేదీ శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో కలకడ పీఎస్‌కు సంబం ధించిన ఐపీసీ సెక్షన్ 336, 279 కేసులు -5, ఏపీ గామింగ్ యాక్టు కేసులు -6, డ్రంక్ అండ్ డ్రైవ్ విత్‌ఎఫ్ఐఆర్ కేసులు-23, పెట్టి కేసులు- 58 మొత్తం 103 కేసులు పరిష్కరమైనట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు.

ప్రయివేటు మెడికల్ క్లినిక్‌లు ఆకస్మిక తనిఖీ

కేవి.పల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

మండలంలోని గర్నిమిట్టలో ప్రయి వేటు మెడికల్ ప్రాక్టీషినర్ క్లినికల్‌లను గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారి శ్యామల సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె క్లినిక్‌ల నిర్వాహ కులతో మాట్లాడుతూ ప్రాక్టీస్ చేసే ప్రతి ఒక్కరు ఖచ్చితంగా క్లినిక్ పేరు బోర్డు ఏర్పాటుచేయాలని, ప్రాక్టీస్ చేసే వారు పేరు ఎదురుగా డాక్టర్ అనే పదం వాడకూడదన్నారు. క్లినిక్ నందు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని వ్యాధులు రాకుండా సలహాలు సూచనలు అందజేసి మిగిలిని వారిని ప్రభుత్వాసుపత్రికి పంపించాలని సూచించారు. ఎటువంటి ఇంజక్షన్లు వేయరాదన్నారు. అనధికారి కంగా మందులు అమ్మడం, వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయడం కాని, వాటిని సూచించడం కాని చేయరాదన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార క్రమంలో వైద్యాధికారి రేష్మా, విస్తరణ అధికారులు కష్ణమ్మ, కష్ణయ్య ఆరోగ్య పర్యవేక్షకులు పురు షోత్తం, చెన్నమ్మ, ఆశారెడ్డి లక్ష్మీ పాల్గొన్నారు.

18న వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

వాల్మీకిపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

పట్టణ పొలిమేరలో వెలసిన శ్రీలింగోద్భవ మహాశివుడు ఆలయ ప్రాంగణం లో ఈనెల 18న మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించ నున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు. మహా శివరాత్రి పురస్కరించుకుని సోమవారం ఆలయంలో పండుగ సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సంయుక్తంగా విడుదల చేశారు. అర్చకులు మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా ఈనెల 18వ తేదీ పగలు ఆలయంలో మహా రుద్రాభిషేకంతో పాటు విశేష పూజలు, రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు శివపార్వతులు కళ్యాణం అనంతరం స్వామి వారి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మురళీమోహన్, సారథి పాల్గొన్నారు.

జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు జునైద్ ఎంపిక

వాల్మీకిపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

పట్టణంలోని కొత్తపేట వీధికి చెందిన జునైద్ స్థానిక స్వతంత్ర భారతి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 8వ తరగతి చదు వుతూ స్థానిక పీఎస్ఆర్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ శిక్షణ శిబిరంలో బాస్కెట్ బాల్‌లో శిక్షణ పొందుతున్నాడు. ఈనెల 3వ తేదీ నూజివీడు లో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనపరిచిన జాతీయ స్థాయి అండర్-14 బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైయ్యారని బాస్కెట్‌బాల్ అసోసియే షన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతల శ్రీధర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాస్కెట్‌బాల్ జట్టు తరుపున ఎంపికైన జూలై జాతీయ స్థాయిలో సైతం రాణిస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల కరె స్పాండెంట్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థి ఎంపికపట్ల అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో జునైద్ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు.

కన్నుల పండుగగా మహారుద్రాభిషేకం

వాల్మీకిపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

స్తానిక ప్రాచీన శ్రీలక్ష్మీ కామేశ్వరస్వామి ఆలయంలో మాఘమాసం సోమ వారం పురస్కరించుకని స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ తో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి స్వామివారికి అభిషేకం, అర్చన, పంచామతా భిషేకం, తదితర కార్యక్రమాలు అనంతరం కన్నుల పండుగగా స్వా మివారికి వేద పండి తుల మంత్రోచ్చారణల మధ్య మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి చేసిన విశేషాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్య క్రమంలో ఆలయన ప్రధాన అర్చకులు గోనవరం శీనాస్వామి, ధర్మకర్త శంకరా చారి, భక్తులు పాల్గొన్నారు.

బుడ్డశనగ మద్దతు ధరకు కేంద్రం భరోసా

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

బుడ్డ శనగ కొనుగోలు కేంద్రం నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటీవ్ మార్కె టింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) సంస్థ ద్వారా క్వింటాల్ రూ.5335 మద్దతు ధర ప్రకటించిందని కేంద్ర ప్రభు త్వ పథకాల ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి తెలిపారు. నేరుగా రైతు ఖాతాల్లో నాఫెడ్ రైతన్నల ఖాతాలో 21 రోజుల్లోనే జమ చేస్తుందని వెల్లడించారు. ఆర్బీసీ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులను కోరారు. దళారులు, వ్యాపార స్థులు సృష్టిస్తున్న అపోహలను నమ్మొ ద్దని రైతులకు సూచించారు. బుడ్డశనగ మద్దతు ధరకు కేంద్రం హామీ ఇస్తుందని రైతులకు భరోసా కల్పించారు. సోమ వారం కడప నగరంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందన్నారు. మాండూస్ తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తం గా పంట నష్టం జరిగితే కేవలం 45 హెక్టార్ల మేర పంటను నష్టం జరిగిం దని జిల్లా అధికారులు నివేదిక ఇవ్వడం అన్యాయమన్నారు. నకిలీ విత్తనాలను అరి కట్టాలని కోరారు. డ్రిప్ ఇరిగేషన్ మెటీరియల్‌ను రైతన్నలకు అందించాలన్నా రు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ లక్ష్మినారాయణరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డి.వెంక టేశ్వర్లు, జిల్లా కార్యదర్శి అనంత కేశవలు పాల్గొన్నారు.

మద్దతు ధరతో శనగలు కొనుగోలు ప్రారంభం

కమలాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మద్దతు ధరతో శనగలు కొనుగోలు జిల్లాలో ప్రారంభించినట్లు మార్క్‌ఫెడ్ జిల్లా అధి కారి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తో కలిసి కమలాపురం డీసీఎంఎస్ కేంద్రం ద్వారా కమలాపురం మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రారంభించారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.5335గా నిర్ణయించిందని కావునా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉన్నతా ధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి రైతు కేంద్రంలో నమోదు చేసుకున్న తరువాత తమ చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుందని దాని ప్రకారం రోజుకు గరిష్టంగా 25 క్వింటాళ్లు చొప్పున రైతుల దగ్గర నుంచి కొనుగోలు కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తరువాత కొను గోలు చేస్తారని వివరించారు. జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రం లో రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ ఖాదర్‌వల్లీ, మేనేజర్ రఘురామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

15 నుంచి టెన్నీస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు టెన్నీస్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగ నున్నాయని ఆల్ ఇండియా సీనియర్ నేషనల్ టెన్నీస్ టోర్నమెంట్ (ఏఐఎస్ టీఏ) టోర్నమెంట్ డైరెక్టర్ జీవన్ విలి యమ్స్ పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ 35, 45, 55, 65, 70 సంవత్సరాలు కలిగిన వారు టెన్నీస్ ఆడుతున్నట్లు వెల్లడించారు. మొదటి సారిగా 35 ఏళ్ల లోపు వారికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎంట్రీలు వచ్చినట్లు చెప్పారు. మొదటి బహుమతి రూ.4.25 లక్షలు అందిస్తున్నట్లు వెల్లడించారు. మొదటి రౌండ్‌కు ప్రవేశించిన వారికి నగదు బహుమతి అందిస్తామన్నారు. రోజుకు రూ.300 చొప్పున వసతి కల్పిస్తా మన్నా రు. అల్పాహారం, విందు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రెసిడెంట్‌గా కలెక్టర్, వైస్ ప్రెసిడెంట్‌గా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. కడప ఆఫీసర్ క్లబ్, యునైటెడ్ క్లబ్, పోలీస్ కోర్టు, మున్సిపల్ మైదానంలో 15, 16 క్వాలిటీ రౌండ్లు 17న మెయిన్ రౌండ్, 21న ఫైనల్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు అతావుల్లా, అపనఝుల్, బసివిరెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నాగనన్న పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం.ఫిబ్రవరి13 ప్రభాతవార్త

నల్లగుట్టపల్లి గ్రామం బి.రాచపల్లికు చెందిన బిసి సీనియర్ నాయకులు మేర నాగన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు నగరంలో ఆసుప త్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఆయనను ఫోన్‌లో పరామరి ్శంచారు. అనంతరం ఆసుపత్రికి అయ్యే ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానిక

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు కరోనాలో పనులు కోల్పోయి, ఇసుక లేక అవస్థలు పడు తున్నారన్నారు. కార్మికుల కుటుంబాలకు రూ.10వేలు జీవనభృతి ఇవ్వాలని కోరినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల సొమ్మును కాజేయడానికి జీఓనెంబర్ 17ను తెచ్చి దాదాపు రూ.1200కోట్లు వారి అవసరాలకు వాడుకొని భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ వెంటనే జిఓనెంబర్ 17ను ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపుకార్డులు మంజూరు చేసి, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.3వేలు పించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్‌రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌కుమార్, దేవ, తిరుమల, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సలీంబాష మొదీన్‌బాషా, తంబయ్య శెట్టి, బాబూ, బెల్లం శ్రీనివాసులు, రవి, వాసు, నాగేశ్వర్ పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సు సర్వీసులు

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మదనపల్లె వన్‌డిపో నుంచి శివరాత్రి పండగ సందర్భంగా భక్తులకు మదన పల్లె నుంచి తంబళ్ళపల్లె కొండ కిందకు 15బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎంవి.రమణారెడ్డి తెలిపారు. ఇక తంబళ్ళపల్లె నుంచి మల్లయ్యకొండ కిందకు 5బస్సులు, మల్లయ్యకొండ కిందనుంచి కొండపైకి 20బస్సులు, అంగళ్ళనుంచి మల్లయ్యకొండకు 8బస్సులు నడపనున్నట్లు తెలిపారు. సాధారణ చార్జీలు చెల్లించి బస్సు సర్వీసులను ప్రయాణీకులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

భర్తతో గొడవపడిన ఓ వివాహిత కత్తితో గొంతుకోసుకొని ఆత్మహత్యకు యత్నించింది. బి.కొత్తకోట మండలం కోటావూరు పంచాయితీ ఎర్రమద్దివారి పల్లెకు చెందిన మధుసూదన్‌రెడ్డి భార్య మంజుల(40) వ్యవసాయ పనులు చేస్తుండేది. ఈ నేపథ్యంలో సోమవారం కుటుంబ సమస్యలపై భర్తతో గొడవ పడింది. దీంతో మనస్థాపంకు గురై ఇంటిలోనే కత్తితో గొంతు కోసుకొని ఆత్మ హత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు బాధితురాలిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి చికిత్సలు అందిస్తున్నారు.

ముగ్గురిపై వేధింపుల కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

వివాహిత ఫిర్యాదు మేరకు ముగ్గురిపై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. మదనపల్లె మండలం వలస పల్లె పంచాయితీ మొలకలదిన్నెకు చెందిన రాజశేఖర్, తులసి దంపతులు కూలిపనుల చేస్తుండేవారు. ఈ క్రమంలో తులసీని అత్తింటివారు కొద్దిరోజులుగా అదనపు కట్నం కోసం వేధిస్తుండడంతో బాధితురాలు ఆదివారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసింది. రాజశేఖర్ అతని తల్లిదండ్రులు చలపతి, నాగరత్నపై వరకట్న వేధింపులు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

లోకేష్ పాదయాత్రతో టీడీపీ గ్రాఫ్ పడిపోయింది

- వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

రాష్ట్రంలో తెదేపా తిరిగి కోలుకునే పరిస్థితి లేదని, ఉన్న కాస్త గ్రాఫ్ కూడా నారా లోకేష్ పాదయాత్రతో పూర్తిగా పడిపోయిందని వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వెనకబడిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి చెందిన వారికే మేలు జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సామాన్యులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కేవలం ఓటు బ్యాంకింగ్‌గా మాత్రమే మిగిలిపోయి రాజకీయంగా వెనకబడిన వారికి తగిన గుర్తింపును ఇచ్చి ఉన్నత స్థానంలో నిలబెట్టిన గొప్ప వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా సాఆజిక న్యాయం చేస్తున్నారని కీర్తించారు. సుపరిపాలన అందిస్తున్న జగన్ సర్కార్‌పై టీడీపీ నాయకుడు నారా లోకేష్ విమర్శలు చేయడం సరికాదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైకాపా అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మదనపల్లె పట్టణంలోని బెసంట్ దివ్య జ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. డిగ్రీ విద్యార్థులకు కామర్స్, ఇంగ్లీష్ బోధించుటకు అనుభవం కలిగి ఉన్న అభ్యర్థు లు ఈనెల 18లోపు కళాశాల నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 20న ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూ, విద్యార్థులకు డెమో తరగతులకు హాజరు కావాలని తెలిపారు. హాజరయ్యే వారు సంబంధిత పిజికోర్సుల్లో 55శాతం మార్కులతో పాటు ఎంఫిల్, పిహెచ్‌డి, యుజిసి నెట్,ఏపిసెట్‌లో అర్హత సాధించిన వారికి ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల నిధులపై బిజెపి నిరసనలు

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల కోసం మంజూరు చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించడంపై సోమవారం బిజెపినాయకులు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిల నిధులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగాజరుగుతున్న ఆందోళనల్లో భాగంగా రాజంపేట జిల్లా ఎస్‌సిమోర్చా ఆధ్వర్యంలో ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసంబంధ విధానాల కారణంగా ఎస్‌సి, ఎస్‌టి యువత నిరుద్యోగులుగా మారారన్నారు. విదేశాల్లో చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీరిని పూర్తిగా నిర్వీర్యంచేసిందన్నారు. పక్కదారి పట్టించిన నిధులను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎస్‌సి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్‌రెడ్డి, నాగబాలకుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు భగవాన్, మల్లికరాణి, వసంతకుమార్, నరసింహులు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఆర్‌డిఓ

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

స్పందనాలో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనాలో ప్రజలు విన్నవించిన సమస్యలను గడువులోపు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకా లకు సంబంధించి ధరఖాస్తు చేసుకొన్న అర్హులందరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇక భూ సమస్యలు, రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి గడువులోపు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఆర్టీసి స్థలాలను లీజుకు ఇవ్వరాదు

టిడిపి పార్లమెంటు నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్టీసి బస్టాండు ఖాళీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వకూడదని రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. సోమవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్టాండుకు సంబంధించిన ఖాళీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తుల న్నింటిని అమ్మడం, లీజుకు ఇవ్వడం చేసి భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఆశ లేకుండా ముఖ్యమంత్రి కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రజల నుంచి ఎన్నుకోబడిన ప్రభుత్వం కేవలం 5ఏళ్ళ కాలపరిమితిలో ఉంటుందన్నారు. ప్రభుత్వ స్థలాలు 33 సంవత్సరాలు ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వాలని ఆదేశించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రభుత్వ ఆస్థుల విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, రామచంద్ర నాయుడు, కత్తి రామ్మూరి, ఆవుల రెడ్డప్ప పాల్గొన్నారు.

హెల్పర్ పోస్టు భర్తీలో అధికారుల జాప్యం

కలికిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మండలంలోని పత్తేగడ పంచా యతీ తెల్లగుట్టమాలపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్పర్‌పోస్టు భర్తీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నా రని గ్రామస్థులు ఆరోపిస్తు న్నారు. గత డిసెంబర్ 31న అంగన్ వాడీ సెంటర్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న హెల్పర్ పదవీ విరమణ పొందింది. అప్పటి నుంచి తెల్లగుట్టమాల పల్లెలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్పర్ పోస్టు భర్తీకి నోచుకోలేదు. ఇటీవల జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి పోస్టులను భర్తీ చేసింది. కానీ వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అధికారులు తెల్లగుట్లమాలపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు జిల్లాస్థాయి అధికారులకు పంపకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ సెంటర్‌లో ఖాళీగా ఉన్న హెల్పర్‌పోస్టు భర్తీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

యోగివేమన జయంతి విజయవంతం చేయాలి

కలికిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మండలంలో ఈనెల 17న జరగనున్న యోగివేమన జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రెడ్డి జేఏసి కార్యవర్గసభ్యులు పులి సత్య నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కలికిరిలో యోగివేమన జయంతి కార్యక్రమంపై సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ తెలుగు పాఠశాలల్లో యోగివేమనకు సంబంధించి కంఠస్త పద్యపోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో కలికిరి మండలం రెడ్డిజేఏసి సంఘం ట్రెజరర్ శేషు కుమార్‌రెడ్డి, సభ్యులు ఆర్.భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణం శ్రీరాములపేట వీధిలో టీడీపీ ఇంఛార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మూడున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరన్నారు. ఇలాంటి పరిస్థితులలో టీడీపీ ని ఆశీర్వదించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడం ఒక్కటే మార్గమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెదేపా 160 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, టీఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీని వాసుల యాదవ్, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, లీగల్ సెల్ జిల్లా సెక్రెటరీ వినోద్‌కుమార్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షుడు సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉర్దూ లైబ్రరీ నూతన కార్యవర్గం ఎంపిక

గుర్రంకొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

గుర్రంకొండలో ఉర్దూ లైబ్రరీ నూతన కార్యవర్గం సోమవారం ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమానికి గుర్రంకొండ సర్పంచ్ మెహర్‌తాజ్, ఎంపిటిసి ఖధీర్‌ల అధ్వర్యంలో జరిగింది. కమిటీ ప్రెసిడెంట్ గా యస్.ఎ కరీముల్లా, సర్పంచ్ మెహర్‌తాజ్‌మిమున్నీసా, కన్వీనర్‌గా కుసుమా, కమిటీ మెంబర్‌లుగా ఖధీర్, యమ్.డి జమీర్‌ఖాన్, అల్లాబకష్, హిదయతుల్లా హుస్సేనీ, మహబూబ్ భాషాను ఎన్నుకొన్నారు. ఈ సంధర్భంగా మెహర్‌తాజ్, ఖదీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకూ రాష్ట్రంలోని అన్ని ఉర్దూ లైబ్రరీలకు నూతన కమిటీలను ఎన్నుకొన్నట్లు తెలిపారు. ఉర్ధూ లైబ్రరీలో ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో విధ్యార్థులకు లైబ్రరీపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్‌లు పాల్గొన్నారు.

16వ వార్షికోత్సవ వేడుకలు

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

జమ్మలమడుగు సీఎస్ఐ క్రైస్ట్ టౌన్ చర్చి 16వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ పి.ఐజాక్ వరప్రసాద్ భారతిలు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిషప్ ఐజాక్ వరప్రసాద్ సంఘం సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. శాంతి, సమాధానం, సాటి మనుషులకు సహాయంతో పాటు ప్రేమను అందించాలన్నారు. అనంతరం ఐజాక్ వరప్రసాద్, భారతిల ను సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమం లో సంఘం సభ్యులు మధుకుమార్, జయరాజు, ఏసుదాను, భాస్కర్, శ్యాం బాబు, ప్రదీప్, జ్యోతి, రాజశేఖర్, జెస్సీ రోజ్, ప్రభావతి, కెజియా, దనపాల్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు 144 జన్మదినం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధురాలు కవయిత్రి సరోజినీ నాయుడు 144వ జన్మదినాన్ని సోమవారం జాతీయ మానవ హక్కుల న్యాయవాది షేక్ అమీన్‌పీరా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో ఆమె చురుకుదనాన్ని గమనించిన హైదరాబాదు నిజాం ఉప కార వేతనాలు ఇచ్చి లండన్ కింగ్స్ కాలేజీలో చదువుకోవడానికి పంపించడం జరిగింది. స్వతంత్ర్య భారతదేశంలో తొలి మహిళా గవర్నర్‌గా ఎన్నికయ్యారు. నివాళులర్పించిన వారిలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది షేక్ రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు రాయల్ కరీముల్లా, బద్వేలు సంఘ మిత్ర సంస్థ అధ్యక్షులు పెంచలయ్య, యునైటెడ్ ముస్లిం ఫోరం ప్రధాన కార్యదర్శి రఫీక్ ఖాన్, టీడీపీ సిటీ అధ్యక్షులు కొండ సుబ్బయ్య టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దస్తగిరి ఉన్నారు.

వాసును విమర్శించే స్థాయి లేదు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డిపైన విమర్శలు చేసే అర్హత డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకు లేదని టీడీపీ జిల్లా సాధికార అధ్యక్షుడు సుబ్బరాయుడు యాదవ్ ఘాటుగా విమర్శించారు. సోమవారం కడప నగరంలోని గాయత్రి టవర్స్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప నగరంలో అభివృద్ధి శూన్యమన్నారు. చింతకుంటలో మైనార్టీ నాయకుడు పైన ఏడిపిస్తుంటే ఒక్కరోజైనా మాట్లాడిన చరిత్ర నీది కాదన్నారు. ఎక్కడైనా నీవు మైనార్టీలకు మేలు చేశావా అని ఆయన ప్రశ్నించారు. గత టీడీపీ హయాంలో కులాల వారీగా లబ్ధి చేకూర్చిన చరిత్ర మాది అన్నారు. నగరంలో జమీల్ అనే టీడీపీ మైనార్టీ నాయకుడి మీద దాడి చేసి స్థలం కబ్జా చేసిన చరిత్ర మేదన్నారు. మీరు చెప్పినట్లు ఏడురోడ్ల సర్కిల్ వద్దనే చర్చకు సిద్ధమన్నారు.

ఏడాది పూర్తి చేసుకున్న శివోహం కమిటీ సేవలు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

శివోహం అన్న ప్రసాద సేవా సంఘం కార్యక్రమాలను కొనసాగిస్తా మని శివోహం సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ప్రథమ వార్షికో త్సవమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కుమారులు మురుకూటి రాజగోపాల్ రెడ్డి హరిచందన, సురేంద్రనాథ్ రెడ్డి కౌసల్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణరెడ్డి, గంగాలక్షుమ్మ, కుటుంబ సభ్యులు భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శివోహం కమిటీ తరపున అన్నదానం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో టింబర్ డిపో ప్రభాకర్ రెడ్డి, సీమాంధ్ర బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పాల్గొని శివోహం కమిటీ సభ్యులతో కలిసి ప్రజలకు భోజనం వడ్డించారు.

నీటి సంరక్షణపై అవగాహన కల్పించండి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

గ్రామాల్లో నీటి సంరక్షణపై ప్రతి ఒక్క రికి అవగాహన కల్పించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు., జల సంజీవని మిషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపీడీవో సభాభవనంలో జలసంరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2024 నాటికి ప్రతి ఒక్కరికి మంచినీటి కుళాయిల ద్వారా 55 లీటర్ల నీటిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం అన్నారు. వీడబ్ల్యూఎస్‌వీ కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా నీటిని అందిస్తామన్నారు. ఎఫ్‌టీకే నీటిని పరీక్షించే పనిపైన ఉన్న యూనిట్లు మహిళా సంఘాలు కలిసి గ్రామంలోని నీటి సమస్య వారి దృష్టికి తీసుకెళ్లా లన్నారు. నీటిని టెస్ట్ పరీక్షలు నిర్వహించి ఆ గ్రామంలోని మంచినీటి శాతాన్ని గుర్తించి అవసరమైనంత వరకు మంచినీరు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్‌కుమార్, పెంచలరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల తనిఖీ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం శెట్టివారిపల్లె, కొర్రపాడులో ఉన్న రైతు భరోసా కేంద్రాలను సోమవారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రభుత్వ నిర్ణయించిన ధరకు అమ్ము కోవాలని తెలిపారు. తదనంతరం శెట్టివారిపల్లె మంగపట్నం గ్రామంలో రబీలో సాగు చేసి పంట నమోదు అయిన వివరాలను ఉన్నతాధికారుల సూచన మేరకు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. సిబ్బంది పంట నమోదు చేసి వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా పంట సక్రమంగా సాగు చేసి ఉన్నారా లేదా విస్తీర్ణం సక్రమంగా ఉందా లేదా అనే విషయాలను పరిశీలించామన్నారు. ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది ఎం.రాధ, నాగస్వర్ణ, వీఆర్వో శివప్రసాద్, రైతులు శేఖర్ నాయుడు, సులోచన, గ్రామ నౌకర్లు యోసోబు, రంగ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలేజీలో అవగాహన సదస్సు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ లెప్రసీ ఆవేర్‌నెస్ క్యాంప్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా.ఖాదర్‌వల్లీ మాట్లాడుతూ స్పర్శలేని పాలి పోయిన చిన్న రాగి రంగులో ఉన్న మచ్చలు, పొడలు కుష్ఠు వ్యాధి లక్షణాలని ఇలాంటి సమస్యలు ఉంటే స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచి తంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.ఖాదర్ వల్లీతో పాటు డా.సమీరా, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పారా మెడికల్ అధికారి నాగన్న, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వీరభద్రయ్య, హెల్త్ అసిస్టెంట్ చంద్ర మోహన్, ప్రవీణ, సూపర్‌వైజర్ సుధా పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెదేపా నాయకులు

కమలాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి సూచనల మేరకు సోమవారం నగర పంచాయతీ పరిధిలోని 8వ వార్డు కె.కొత్తపల్లెలో ఇదేం కార్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి, మైనార్టీ నాయకుడు ఖాదర్‌బాషా, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, రైతు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, రామమునిరెడ్డి, రేలా చంద్ర, శంకర్ యాదవ్, తెదేపా నియోజకవర్గ కాపు ప్రచార కార్యదర్శి దాది రామయ్య, రమేష్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మల్లేష్, సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మల్లేష్, సుబ్బారెడ్డి

సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీల్లో కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

కడప, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

వైయస్సార్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 11-12 వ తేదీలలో కడప మున్సిపల్ గ్రౌండ్ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్-2023 పోటీలలో కెఎస్ఆర్ఎమ్ విద్యార్థులకు తృతీయ స్థానంలో గెలుపొందారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గెలుపొందిన విద్యా ర్థులు బాలురు ఉదయ్ కుమార్, మన్సూర్, హరి, అజయ్ కుమార్, మౌళి, బాలికల నుండి మహాలక్ష్మి, అనిత, పూర్ణిమ, భార్గవి, నాగాంజలి, గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ వంశీ నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్ పై పీడి యాక్ట్ నమోదు చేయాలి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 13

ప్రభాతవార్త :

బాబాసాహెబ్ డా॥ బి.ఆర్.అంబేద్కర్‌ను కాల్చి చంపుతానని మతోన్మాదముతో అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ పై పీడీ యాక్ట్ రాజ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మాల మహాసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశ పౌరులకేగాక ప్రపంచ దేశాలలో మేధావి అయిన భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, నేనే బతికుంటే ఆనాడు గాడ్సే గాంధీని చంపినట్లు అంబేద్కర్‌ను కూడా చంపేవాడని కుల దురహంకారంతో మతోన్మాదంతో మాట్లాడడం భారత దేశ పౌరులందరినీ అవమానపరచడమేనని, అటువంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని జీవితాంతం జైలులో ఉండేలా చేయాలని చెప్పి, దాని కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని దానికి వారు కృషి చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయులు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలందరికీ రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడిని ఆ విధంగా మాట్లాడడం సరి కాదని, ఇకనైనా అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే రాజ్యాంగ సమితి కో ఆర్డినేటర్ ముండ్లపాటి పిచ్చయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు పడిగె వెంకటరమణ, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బద్వేలు తాలూకా అధ్యక్షులు నాగిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

3 సబ్‌స్టేషన్‌లు మంజూరు

పుల్లంపేట, ఫిబ్రవరి 13

ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో విద్యుత్తు అదనపు లోడు తగ్గించుకొనేందుకు 3 సబ్‌స్టేషన్‌లు మంజూరు అయ్యాయని తహశిల్దారు నరసింహకుమార్ తెలిపారు. సోమవారం గ్రీవెన్‌సెల్‌లో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనంతసముద్రం, శ్రీరంగరాజపురం, సాధువారిపల్లె గ్రామాల్లో ఈ సబ్‌స్టేషన్‌లు మంజూరు అయ్యాయని, వీటికి ఒక్కో సబ్‌స్టేషన్‌కు ఒక్కొక్క ఎకరా భూమిని కేటాయించాల్సిందిగా ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రావడంతో ఈ మేరకు వారికి భూమిని కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే మండలంలో ఎమ్మెల్సీ కోడ్‌ను ఈనెల 9వ తేది నుంచి పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఎంసిసి టీమ్‌లో ఎండిఒ లీడర్‌గాను, ఎస్ఐ, కానిస్టేబుళ్లు సభ్యులుగాను ఉంటారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి ఎండిఒను హెడ్‌గా వేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు పొందినట్లు ఆయన తెలిపారు. అంతకుముందు గ్రీవెన్‌సెల్‌లో దేవసముద్రం దళితవాడకు సంబంధించి 333 సర్వేనంబరులో 1.11 ఎకరాలు ఇంటి స్థలాలపై దళితులు ఇచ్చిన ఫిర్యాదుపై తహశిల్దారు ఇరువర్గాలను పిలిపించి మాట్లాడారు. అందులో బిసి వర్గానికి చెందినవారిపై తహశిల్దారు కొంత కోపోద్రిక్తుడై ఉన్నతాధికారులు విచారణ జరుపుతుంటే మీరెలా చెట్లు నాటుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు తొలగిస్తారా... మమ్మల్ని తొలగించమంటారా అంటూ ఆయన కొంత ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరిస్తామని అంతవరకు గ్రామకంఠం కాబట్టి ఎవరూ అందులో ప్రవేశించడానికి వీలులేదని కొంత గట్టిగా మందలించడం జరిగింది. అలాగే పలువురు అర్జీలను రకరకాల సమస్యలపై అందజేశారు. ముఖ్యంగా కొన్ని స్పందన అర్జీలను గ్రీవెన్‌సెల్‌లో రావడం విశేషం. ఈ కార్యక్రమంలో తహశిల్దారు నరసింహకుమార్‌తో పాటు పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారానికి ఎంపికైన సుదర్శన్‌శర్మ

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈ యేడాది జాతీయస్థాయి ఉగాది పురస్కారానికి రైల్వేకోడూరుకు చెందిన బండాత్మకూరు సుదర్శన్‌శర్మ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. న్యూఢిల్లీలోని జాతీయ స్థాయి ఆదిలీలా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ, సుదర్శన్‌శర్మ నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మార్చి నెలలో న్యూఢిల్లీలోని మింట్‌రోడ్డు ప్రాంతంలో జరగనున్న జాతీయస్థాయి ఉగాది వేడుకల్లో సుదర్శన్‌శర్మ ఈ పురస్కారాన్ని అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

అమ్మవారిశాల అభివృద్ధికి కృషి చేస్తాం

- దర్శి సుబ్రమణ్యం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 13

ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాల ఆలయ అభివృద్ధితో పాటు, ఆర్యవైశ్య స్మశాన వాటికలో మౌళిక వసతులకు, శ్మశాన వాటిక ముందు నిర్మాణం చేపడుతున్న షాపంగ్ కాంప్లెక్స్‌కు సోమవారం పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రీ సత్యనారాయణ హార్డ్‌వేర్స్ యజమాని దర్శి సుబ్రమణ్యం, సోమిశెట్టి భాస్కర్, వైభవ్ ప్రసాద్, సముద్రాల చిన్నాతో పాటు పలువురు ఆర్యవైశ్యులు వారి వంతు సహాయ సహకారాలను అందజేశారు. అనంతరం దర్శి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు అమ్మవారిశాల అభివృద్ధే ధ్యేయంగా ఎంతగానో కృషి చేయడంతో పాటు పట్టణంలో ఎవరైనా ఆర్యవైశ్యులు అకాల మరణం చెందినపుడు ఆర్యవైశ్య స్మశాన వాటికలో కనీస వసతులు కూడా లేకపోవడంతో గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అయితే ప్రస్తుత కమిటీ సభ్యులు స్మశాన వాటికలో అవసరమైన మౌళిక వసతులను కొరత లేకుండా చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. అలాగే సముద్రాల రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యుల సహకారంతో వైకుంఠ రథాన్ని వితరణ చేయడం వలన పట్టణంలో ఎక్కడైనా ఎవరైనా ఆర్యవైశ్యులు మృతిచెందినపుడు వారికి ఉచితంగా వైకుంఠ రథం ఏర్పాటుచేస్తూ స్మశాన వాటికలో అవసరమైన అన్ని రకాల వసతులకు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మరి కొందరు దాతలు ముందుకొచ్చి షాపింగ్ కాంప్లెక్స్‌కు సహకరించి నిరుపేద ఆర్యవైశ్యుల ఉపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారిశాల అభివృద్ధితో పాటు, స్మశాన వాటికలో అవసరమైన మౌళిక వసతులకు, నిరుపేద ఆర్యవైశ్యుల ఉపాధి కొరకు నిర్మాణం చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌కు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడం ఎంతో సంతోషకరం అన్నారు. పలువురు దాతల సహకారంతోనే అమ్మవారిశాల అభివృద్ధి జరిగిందన్నారు. పేద ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు తమ కమిటీ తరుపున ఎప్పటికీ ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొలిశెట్టి సుబ్బారావు, చలపాటి రవి, బెస్తవేముల శ్రీనివాసులు, జూటూరు రవి కుమార్, పసుపుల రవి శంకర్, చాటకొండు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు కమిటీ సభ్యులు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభ్యసన అభివృద్ధిపై శిక్షణ

చిట్వేలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చిట్వేలి స్థానిక మండల పరిధిలోని ప్రాథమిక మెయిన్ స్కూల్ నందు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు ఆధ్వర్యంలో అభ్యసన అభివృద్ధి శిక్షణను సోమవారం ఇవ్వడం జరిగిందని జిల్లా రీసోర్స్ పర్సన్‌లు పసుపుల రాజశేఖర్, కె.హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా రీసోర్స్ పర్సన్‌లు పసుపుల రాజశేఖర్, కె.హరినాథ్ మాట్లాడుతూ మౌళిక భాష సామర్థ్యాలైన మాట్లాడటం, చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం వంటి నైపుణ్యాలను సాధించేలా పియర్ గ్రూప్‌ల తల్లిదండ్రుల, కమ్యూనిటీ భాగస్వామ్యంతో పిల్లల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు తోడ్పడాలన్నారు. అభ్యసన అభివృద్ధి కార్యక్రమంను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తేనే విద్యార్థి అభ్యసనా అభివద్ధిని మెరుగుపరిచిన వారిగా ఉంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు పాఠ్యప్రణాళిక, డైరీ, కేసు స్టడీ, వెనుకబడిన విద్యార్థుల జాబితా వారి అభివద్ధికి దోహదపడే కృత్యాలు మొదలగునివి ఏరోజుకారోజు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి..

- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం
- హెల్మెట్ లేని కేసులు 174, సీట్ బెల్ట్ ధరించని వారిపై 29 కేసులు
- ల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. సోమవారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 203 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 174 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 29 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

ఎంపి నిధులతో ముమ్మరంగా ప్రారంభమయిన ఈద్గా ప్రాంగణంలోని ఓజూఖానా నిర్మాణం

-రంజాన్ మాసం ప్రార్థనలు కోసం ఒజూఖానా నిర్మాణం పనులను పూర్తి చేస్తాం

రాయచోటి.ఫిబ్రవరి13

ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలోని ఓజూఖానా నిర్మాణ పనులను రంజాన్ మాసానికి పూర్తి చేస్తామని ఈద్గా కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యాపారి మహమ్మద్ ఖాన్ చెప్పారు. రాజంపేట పార్లమెంట్ సభ్యుడు మిధున్‌రెడ్డి నిధులతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు బేపారిమహ్మద్‌ఖాన్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధికి వారు అందించిన సహకారం పట్ల ప్రతి ఒక్క ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో కూడా ఈద్గా ప్రహరీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు కూడా ఎంపి నిధులతోనే చేపట్టడం జరిగిందన్నారు. గత నెలలో ఈద్గాలో జరిగిన సమావేశంలో ఈద్గాలో ప్రార్థనలకు వచ్చే వారికి ఓజూఖానాను నిర్మించాలని కమిటి తరపున ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎంపిదృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ నిర్మాణం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి రంజాన్ మాసంలో జరిగే ప్రార్థనలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫజులల్ బేగ్, గౌస్‌పీర్, అంజాద్, బేపారి జబివుల్లా ఖాన్, షాకీర్, అసద్, అనస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రీవెన్‌సెల్ అర్జీదారులకు, ప్రజలకు ఉచిత అన్నదానం

రాయచోటి.ఫిబ్రవరి13

ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాలకు ప్రతి సోమవారం వచ్చే గ్రీవెన్‌సెల్ అర్జీదారులకు, వైఎస్సార్‌సిపి మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం చేశారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో తొమ్మిదవ వారానికి చేరుకుందని, ఈ అన్నదాన కార్యక్రమం ఆప్యాయత, ప్రేమగా కొసరి కొసరి కడుపు నిండేలా సేవకులు బోజనాలను వడ్డించారు. రుచికరమైన, నాణ్యమైన బోజనాన్ని ఉచితంగా అందిస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీనియర్ పాత్రికేయున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి

గాలివీడు, ఫిబ్రవరి13

ప్రభాతవార్త

మండలంలో సీనియర్ పాత్రికేయులుగా పనిచేసిన పూజారి నాగేశ్వర రావ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సోమవారం పులుకుంట గ్రామం బోరెడ్డిగారిపల్లిలోని ఆయన స్వగృహంలో తనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులు మరియు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఆసుపత్రికి ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పూజారి నాగేశ్వర రావ్ త్వరగా కోలుకోవాలని ద్వారకనాథరెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డ్ మెంబర్ మహబూబ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

వెలుగుసిబ్బంది లక్షరూపాయలు స్వాహా

-పట్టించుకోని అధికారులు -ఎంపిడివోకు పిర్యాదు

వీరబల్లి, ఫిబ్రవరి13

ప్రభాతవార్త

మండలంలో గడికోట పంచాయతీలో డ్వాక్రా మహిళల డబ్బులు బ్యాంక్‌లో జమచేయకుండా పంచాయతీ ఆనిమేటర్ గూటం నాగఅంజి స్వాహా చేసినట్లు మహిళలు తెలిపారు. ఈ విషయాన్ని 6 నెలల ముందు వెలుగు సిబ్బందికి సంబందించిన ఎపిఎంకు, సిసి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినా పట్టించుకోలేదు. జయలక్ష్మీ, శ్రీ ఆంజనేయం, వినాయక గ్రూపు మహిళలు సోమవారం స్థానిక ఎంపిడివోకు పిర్యాదు చేశారు. ఆయన దానికి సంబందించిన అధికారులను పిలిపించి దీనిపై ఆరాతీశారు. బ్యాంక్‌లో తీసుకున్న అప్పుకు జమ చేయుటకు నెల నెల కూలీ చేసుకుని బ్యాంక్‌లో కట్టుమని స్థానిక వెలుగు సిబ్బంది అయిన ఆనిమేటర్‌కు డబ్బులు ఇవ్వడం జరిగింది. అనిమేటర్ నాగఅంజి బ్యాంక్‌లో కట్టకుండా స్వాహాచేసినట్లు మహిళలు తెలిపారు. ఇప్పుడు సంబందించిన అధికారులు మాకు సంబందం లేదని తీసుకున్న అప్పు మహిళలే చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. దీనిపై ఎంపిడివోకు పిర్యాదు చేయగా, మండల స్థాయికి సంబందించిన అధికారులు నిర్లక్ష్యం వలనే ఇలా జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈ విషయంపై ఆనిమేటర్ నాగ అంజిని అడిగి ఆడబ్బును ఎలాగైనా తిరిగి కట్టించాలని, లేదంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మహిళలు పేర్కొన్నారు.

చాకచక్యంగా మొబైల్ బాధితునికి అప్పగింత

పోగొట్టుకున్న మొబైల్, డబ్బులు బాధితునికి అందజేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్.

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 13

ప్రభాతవార్త :

బద్వేలు మండల పరిధిలోని తొట్టిగారిపల్లె గ్రామానికి చెందిన సిద్దిక్ అనే యువకుడు వారి తల్లి ఆరోగ్యం సరిగా లేక ద్విచక్ర వాహనంపైన ఆసుపత్రికి తీసుకువస్తున్న సమయంలో నాలుగు రోడ్ల కూడలిలో మొబైల్‌తో పాటు పౌచ్‌లో ఉన్న కొంత నగదు కింద పడిపోవడంతో గమనించిన ఓ వ్యక్తి మొబైల్, నగదును తీసుకెళుతుండగా అక్కడే వాహనాల తనిఖీ చేస్తున్న అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్ గమనించి అతనిని విచారించి కింద పడిపోయిన మొబైల్, నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతలోనే సిద్దిక్ అనే యువకుడు హాస్పిటల్ నుండి మొబైల్‌కు ఫోన్ చేసిన వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ ఫోన్ తీశారు. వారిని విచారించగా తన తల్లికి ఆరోగ్యం సరిగా లేక త్వరగా ద్విచక్ర వాహనంలో వెళుతూ మొబైల్ నాలుగు రోడ్ల కూడలిలో కింద పడిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ సిద్దిక్‌కు నగదుతో పాటు మొబైల్‌ను అప్పగించారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి 20 నిమిషాల వ్యవధిలోనే కింద పడిపోయిన మొబైల్, నగదును బాధితునికి అప్పచెప్పడంతో సిద్దిక్ అనే యువకుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాహనాలు తనిఖీ : పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం సాయంత్రం అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్ వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలు నడిపేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం వలన అనేక రకాల ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్‌తో పాటు వాహనానికి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ ఉండాలని, అనంతరం పలువురు యువకులకు రోడ్డు ప్రమాదాలపై పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గంగన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ శ్రీకాంత్.

హైనా దాడిలో 15గొర్రెలు మృతి

హైనా దాడిలో మృతి చెందిన మందలోని గొర్రెలు
హైనా దాడిలో చిందరవందరగా పడిఉన్న గొర్రె మృతదేహం

రామసముద్రం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని కురిజల గ్రామానికి చెందిన మునెమ్మకు చెందిన గొర్రెలపై హైనా దాడి చేసి 15గొర్రెలను గాయపరిచింది. ఈ గొర్రెల దిడ్డిలో మొత్తం 35గొర్రెల మంద ఉండేవి. హైనా దాడిలో 15గొర్రెలు మృతి చెందడంతో మునెమ్మ బోరున విలపిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో హైనా దాడి చేసి గొర్రెల మందపై పడడంతో మృతి చెందిన గొర్రెలను చూసి గ్రామస్థులు నివ్వెరపోతున్నారు. గొర్రెలను మేపుకొంటూ జీవనాధారంగా జీవిస్తున్న మునెమ్మ పరిస్తితి మరి దారుణంగా తయారైంది. స్థానిక బిటీ అఫీసర్ శ్రీదేవి మృతి చెందిన గొర్రెలకు పంచనామా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దాడిచేసిన జంతువు ఆనవాళ్ళు సంఘటనా స్థలంలో లేవని కర్నాటక సరిహద్దు అటవీప్రాంతం ఉండడంతో గొర్రెలపై దాడికి పాల్పడింది హైనాగా గుర్తించామన్నారు. గొర్రెల మృతిపై ప్రభుత్వానికి నివేధికలు పంపి బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.

స్పందనా కార్యక్రమాన్ని సద్వినియోగపరచు కోవాలి

తాహశీల్దారు : దామోదర్‌రెడ్డి

గోపవరం,ఫ్రిబ్రవరి 13

ప్రభాతవార్త;

స్పందనా కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని తాహశీల్దారు దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యా గ్రామ విఆంఓలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.గ్రామాలలో ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రజలను కోరారు.అదే విదంగా అన్ని శాఖల అదికారులు స్పందనా కార్యక్రమంలో అందుబాటులో ఉంటారన్నారు. వ్యయ ప్రయాసలతోర్చి జిల్లా కేద్రానికి వెల్లాల్సిన అవసరం లేదన్నారు.ప్రతి సమస్యనూ స్థానిక తాహశీల్దారు కార్యాలయంలోనే పరిస్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ నాగరాజు,ఎంపిడిఓ హరినారాయణ,ఏఓ అరవింద నాయక్, ఎంఈఓ చెన్నయ్య,ఏపిఓ జయచంద్ర,ఏపిఎం శివప్రసాద్, పశువైద్యాదికారి కృష్ణవేణి, ఈఓపిఆర్‌డి హసీనాలు పాల్గొన్నారు.

రాష్ట్రపతి అవార్డుకు ఎంపికయిన స్కౌట్ విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రశంసలు

రాయచోటి, ఫిబ్రవరి13 ప్రభాతవార్త

రాష్ట్రపతి చేతులు మీదుగా అందించే గోల్డెన్ యారో అవార్డులకు ఎంపికైన స్కౌట్స్ విద్యార్థులను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నుంచి 6 మంది విద్యార్థులు రాష్ట్రపతి అవార్డుకు ఎంపిక కావడం ఎంతో శుభపరిణామమన్నారు. విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన స్కౌట్ అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. డీఈవో రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 23 వరకు హర్యానాలో జరిగే గోల్డెన్ యారో అవార్డు ఉత్సవంలో అన్నమయ్య జిల్లాకు చెందిన స్కౌట్ విద్యార్థులు ఉండటం ప్రతి ఒక్కరూ